షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 11 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-




## ఆ నోట్లు ఎక్కడ?

- మిస్టరీగా మారిన రూ.6,700 కోట్లు..
- ఇప్పటికీ తిరిగి రాని నోట్లు..
- రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి ఏడాదిన్నర దాటింది.
- భారతదేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో రూ.2000 నోట్లను డిపాజిట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశం
- 2024 నాటికి రూ.6,691 కోట్లకు తగ్గిందని ఆర్‌బీఐ అధికారిక గణాంకాలు

## అద్భుతాలు చేసే వారు

# మాతో రండి

- రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా చేయడమే తమ లక్ష్యం
- హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని నిర్మించాలన్నది ప్రభుత్వ ఆలోచన
- హైటెక్ సిటీలో సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం
- చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం
- అవుటర్ రింగ్ రోడ్డు-రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తాం



హైదరాబాద్

పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో కలిసి కంపెనీలు ముందుకు వస్తే అద్భుతాలు చేయవచ్చన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా చేయడమే తమ లక్ష్యమన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని నిర్మించాలన్నది ప్రభుత్వ ఆలోచనగా చెప్పుకొచ్చారు. శుక్రవారం హైటెక్ సిటీలో సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ క్రమంలో ఈవీ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెట్టామన్నారు. ఆయా వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు ట్యాక్స్ తొలగించామని వివరించారు. హైదరాబాద్ సిటీని వరదలు లేని నగరంగా తీర్చి దిద్దాలన్నదే తమ ఆలోచనగా చెప్పుకొచ్చారు - మిగతా3లో



## ఎమ్మెల్సీ స్థానాలకు బీజేపీ అభ్యర్థుల ప్రకటన

- నల్లగొండ - వరంగల్ - ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా పులి సరోత్తమ్ రెడ్డి
- కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా మల్కా కొమరయ్య
- కరీంనగర్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ - మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సి అంజిరెడ్డి

హైదరాబాద్

తెలంగాణలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థులను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. నల్లగొండ - వరంగల్ - ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా పులి సరోత్తమ్ రెడ్డి, కరీంనగర్ - నిజామాబాద్ - మిగతా3లో

### ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై

## హైకోర్టు అసంతృప్తి




- ఆ షోలు రద్దు చేశామంటూ మళ్లీ ఏంటిది..
- బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటి
- ఇకపై బెన్‌ఫిట్‌షోలకు అనుమతించేది లేదని స్పష్టం
- అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలి
- హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్

గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను - మిగతా3లో



### మహారాష్ట్రలో బీజేపీ విజయానికి

## ఆర్ఎస్ఎస్ ప్రధాన కారణం


- గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడానికి ఆర్ఎస్ఎస్ పని విధానం, దాని దూకుడు
- హిందూత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలు
- అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 సీట్లు గెలుచుకున్నది
- శరద్ పవార్ ప్రశంస

# టార్గెట్ కేసీఆర్...

## రేవంత్ వ్యూహం అదేనా?

హైదరాబాద్

తెలంగాణలో ఎన్నికలు ముగిసి ఏడాది గడిచినా.. అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ఆగడం లేదు. సీఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై కమిషన్ వేశారు. తర్వాత విద్యుత్ కొనుగోలు ఒప్పందంపైనా విచారణ కమిషన్‌ను నియమించారు. ఇదే సమయంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగు చూసింది. వీటితో రేవంత్ సర్కార్ కేసీఆర్‌తోపాటు కేటీఆర్, హరీశ్‌రావును ఇరుకున - మిగతా3లో





### ఎక్కువ రేటుకు టిక్కెట్లు అమ్మితే...

## తాట తీస్తాం

- తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఇష్టారాజ్యంగా టికెట్ రేట్లు పెంచేసి.. ప్రయాణికుల్ని గుల్ల చేస్తుంటారు.
- అధిక ధరలకు బస్సు టికెట్లు విక్రయించినట్లు తెలిస్తే.. ఆయా బస్సుల్ని సీజ్ చేస్తామంటూ హెచ్చరికలు
- తెలంగాణ ఆర్టీసీ ప్రజల సౌకర్యార్థం ఏకంగా.. 6,432 ప్రత్యేక బస్సులను టీజీఆర్టీసీ నడపేందుకు నిర్ణయం

హైదరాబాద్

సంక్రాతి వచ్చిందంటే.. బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్ హడావిడి ఏ తీరుగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అవకాశం వచ్చింది కదా అని అందిన కాడికి దండుకునేందు సిద్ధమైపోతుంటారు. ఇష్టారాజ్యంగా టికెట్ రేట్లు పెంచేసి.. ప్రయాణికుల్ని గుల్ల చేస్తుంటారు. కానీ.. ఇకపై అలా వీలు కాదంటున్నారు? తెలంగాణ రవాణా, బీసీ - మిగతా3లో

## దేవాలయాల నిర్మాణానికై ముప్పై లక్షల విలువైన భూమి దానం చేసిన బొలిశెట్టి సౌమ్య లక్ష్మణ్ దంపతులు

షణ్ముఖ వెలుగు కేతన పల్లి మున్సిపాలిటీ ప్రతినిధి జనవరి 10

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల పరిధిలోని అయ్యప్పస్వామి భక్తులైన బొలిశెట్టి సౌమ్య లక్ష్మణ్ దంపతులు తమ సొంత భూమి దాదాపు గా ముప్పై లక్షల విలువ గల ఐదు గుంటల భూమి (ఆరు వందల ఐదు గజాలు) ని ఆ స్థలంలో నూతనంగా దేవాలయాలు నిర్మించడానికి భూమి ని విరాళంగా అందజేశారు. వీరి ఔదార్యానికి స్థానిక ప్రజలు కాంగ్రెస్ నాయకులు స్థానిక కౌన్సిలర్ బొలిశెట్టి సునిత భూమిని దానం చేసిన బొలిశెట్టి సౌమ్య- లక్ష్మణ్ దంపతులను ఘనంగా సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్, కౌన్సిలర్ బొలిశెట్టి సునీత,కిషన్ షణ్ముఖ వెలుగు కెతన పల్లి విలేఖరి సుంకే విజయ్ కుమార్, కౌన్సిల్ సభ్యులు పాల్గొని భూ దాతలను ఘనంగా సన్మానించారు.



## క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 10:** అడ్డ గూడూరు మండల కేంద్రంలో ఎస్వీఆర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసం తో పాటు శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కో ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటికాల చిరంజీవి పూల పల్లి సోమిరెడ్డి పాశం సత్యనారాయణ గూడెపు పాండు , బొమ్మ గాని లక్ష్మయ్య, నిమ్మనగొటి జోజి, మార్కెట్ డైరెక్టర్ బాలెంల సాగర్, బాలెంల సైదులు, మహిళా నాయకురాలు దాసరి వీర లక్ష్మి,ఎస్వీఆర్ యూత్ అధ్యక్షులు పూల పల్లి రాజశేఖర్ రెడ్డి, యూత్ సభ్యులు సుతారపు నరేష్, పయ్యావుల సాయికుమార్, జోగు మధు నరేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డ గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి గా బాధ్యతలు స్వీకరించిన భరత్ కుమార్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 10:** అడ్డ గూడూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిగా డిప్యుటేషన్ పై బుధవారం భరత్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాజపేట మండల వైద్యాధికారి గా పనిచేసి అడ్డ గూడూరు మండల వైద్యాధికారి గా బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలు అడ్డ గూడూరు వైద్యాధికారి గా పని చేసిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ రాజపేట మండల వైద్యాధికారి గా డిప్యుటేషన్ పై వెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ.. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి వైద్యం అందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గా బాధ్యతలు స్వీకరించిన భరత్ కుమార్ కు హాస్పిటల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు

## మహారాష్ట్రలో బీజేపీ విజయానికి ఆర్ఎస్ఎస్ ప్రధాన కారణం..

ముంబై: ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను ఆయన ప్రశంసించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయానికి ఆ సంస్థ ప్రధాన కారణమని అన్నారు. ముంబైలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి శరద్ పవార్ మాట్లాడారు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడానికి ఆర్ఎస్ఎస్ పని విధానం, దాని దూకుడు, హిందూత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలని తెలిపారు. అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 సీట్లు గెలుచుకున్నదని అన్నారు. కాగా, అంకితభావంతో పనిచేసే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బీజేపీ విజయానికి ఒక ఉదాహరణ అని శరద్ పవార్ తెలిపారు. అట్టడుగుస్థాయి వరకు ఆ సంస్థ కీలకంగా పని చేసిందని ఆయన కొనియాడారు. 17 కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు, ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) ఓటు బ్యాంకు విశ్వాసాన్ని బీజేపీ తిరిగి పొందడం కూడా ఎన్డీయే విజయానికి కారణాలని అన్నారు.

## అ నోట్లు ఎక్కడ?

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి ఏడాదిన్నర దాటింది. అయితే 1.88 శాతం కరెన్సీ నోట్లు ఇంకా వెనక్కి రాలేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనవరి 1, 2025న అధికారికంగా ప్రకటించింది. ఆర్‌బీఐ డేటా ప్రకారం, తిరిగి రాని కరెన్సీ నోట్లు రూ.6,691 కోట్లు ఉందని తెలిపింది. 2023లో రూ.2 వేల నోట్లను వెనక్కి తీసుకున్నారు. తదనంతరం, భారతదేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో రూ.2000 నోట్లను డిపాజిట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దీని ప్రకారం ప్రజలు తమ వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను బ్యాంకులతో పాటు ప్రభుత్వ ఆమోదం పొందిన స్థలాల్లో డిపాజిట్ చేశారు. ఈ పథకం చెలామణిలో ఉన్నప్పుడు మొత్తం రూ.2000 నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. ఇది డిసెంబర్ 31, 2024 నాటికి రూ.6,691 కోట్లకు తగ్గిందని ఆర్‌బీఐ అధికారిక గణాంకాలు తెలిపాయి. అంటే చెలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 98.12 శాతం తిరిగి వచ్చినట్లు ఆర్బీఐ ప్రకటించింది. దానికి సంబంధించి రూ.2 వేల నోట్లలో 1.88 శాతం తిరిగి రాలేదు. ఆర్‌బీఐ అధికారిక గణాంకాల ప్రకారం దీని విలువ రూ.6,691 కోట్లు.

**ప్రింటింగ్ నిలిపివేత**

గతంలో 2018-19లో రూ.2 వేల నోట్ల ముద్రణ నిలిచిపోయింది. అంటే రూ.1000, రూ.500 నోట్ల రద్దు తర్వాత ప్రజలకు డబ్బులు అందడంలో ఇబ్బంది ఏర్పడింది. ఈ క్రమంలోనే రూ.2 వేల నోట్లను ప్రవేశపెట్టారు. ఈ లక్ష్యం నెరవేరిన తర్వాత రూ.2వేల నోట్ల ముద్రణ నిలిపివేసింది.

## ఉగ్రవాదులున్న జైలు వద్ద డ్రోన్.. 8 రోజుల తర్వాత గుర్తింపు

**భోపాల్:** ఉగ్రవాదులను ఉంచిన జైలు వద్ద డ్రోన్ ల్యాండ్ అయ్యింది. కెమెరాలున్న దీనిని 8 రోజుల తర్వాత భద్రతా సిబ్బంది గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ జైలులోని భద్రతా ప్రమాణాలపై విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. అక్కడి కేంద్ర కారాగారంలో కరుడు గట్టిన 69 మంది ఉగ్రవాదులను ఉంచిన ప్రత్యేక సెల్ బీ బ్లాక్ సమీపంలో ఒక డ్రోన్ పడి ఉంది. జనవరి 8న భద్రతా సిబ్బంది దీనిని గుర్తించారు. కాగా, కెమెరాలున్న చైనా తయారీ డ్రోన్ భోపాల్ జైలు వద్ద కనిపించడం కలకలం రేపింది. డిసెంబర్ 31న అది అక్కడ ల్యాండ్ అయినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా భద్రతా సిబ్బంది తెలుసుకున్నారు. గత ఎనిమిది రోజులుగా జైలు ప్రాంగణంలో ఆ డ్రోన్ ఉన్నప్పటికీ ఎవరూ గమనించలేదు. ఈ నేపథ్యంలో ఆ జైలులో భద్రతా లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తాయి.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి


**ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్**



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 10:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు వరంగల్ జిల్లా ఆద్వర్యంలో నర్సంపేట లోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో జనవరి 12 స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని విద్యార్థులతో డ్రగ్స్ అవేర్ నెస్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రపంచ దేశాలకు భారతీయ సంస్కృతిని చాటి చెప్పారని, హిందుత్వాన్ని జాగృత పరిచారన్నారు. ఆయన జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. నేటి కాలంలో మాదక ద్రవ్యాలు విద్యార్థుల ప్రాణాల మీదికి తెస్తున్నాయని రోజు రోజుకు డ్రగ్స్ స్మగ్లింగ్ పెరిగిపోతుందన్నారు. ప్రభుత్వాలు ఎంత కట్టడి చేసినా ఆగడం లేదని , మాదక ద్రవ్యాలకు బానిసలై ఎంతో మంది యువకులు తమ ప్రాణాలను బలి తీసుకుంటున్నారని అవేదన వెలిబుచ్చారు. డ్రగ్స్ వల్ల ఎన్నో కుటుంబాలు నాశనం అయ్యాయని, విద్యార్థులు యువకులు, మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులను, స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని తమ జీవితంలో ఎదగాలని విద్యార్థులను కోరారు. ప్రతి విద్యార్థి జాతీయ భావాలతో దేశాన్ని కాపాడుకోవాలని, విదేశీ విష సంస్కృతిని విడనాడి స్వదేశీ సంస్కృతిని పాటించాలని కోరారు. అనంతరం కళాశాల ఏఓ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చదువులపై దృష్టి పెట్టాలని, విష సంస్కృతులను దూరంగా పెట్టి జీవితాన్ని ముందుకు సాగించాలన్నారు. అలాగే ట్రాఫిక్ రూల్స్ ప్రభుత్వ అధికారుల సూచనలు క్రమం తప్పకుండా పాటించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ నర్సంపేట నగర కార్యదర్శి రాకం రాకేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిప్పారపు గణేష్ నెక్కొండ జాయింట్ సెక్రెటరీ దాసరి గణేష్ , కార్యకర్తలు సాయి ప్రణయ్ అభి విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవ వైవిధ్య నిలయం ... పాకాల







**వన్యప్రాణుల నివాస అనుకూలతలు పై సర్వే**

**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి జనవరి 10:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని పాకాల అభయారణ్యం.. వన్యప్రాణులు, పక్షులు, మొసళ్ళు జీవించడానికి అనుకూల ప్రతికూలతల పై జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇటీవల సర్వే నిర్వహించింది. పక్షుల కోసం ఒకటి, మొసళ్ల కోసం మరో బృందం పనిచేసింది. గత మూడేళ్లలో ఇది 12 వ సారి. జీవ వైవిధ్యానికి నిలయమైన కాలుష్య రహిత సరస్సు పాకాల అభయారణ్యంలో ఏటా వలస పక్షులు సేద తీరుతాయి. సైబీరియా, ఉక్రెయిన్ ల నుంచి వచ్చే పక్షులకు ఇక్కడి వాతావరణం అనుకూలంగా ఉందా లేదా అనే అంశాలను గుర్తించనున్నారు. వన్యప్రాణులు అడవిలో ఎన్ని ఉన్నాయి.. ఏయే రకాలున్నాయి నే వివరాలను సేకరించి గతంలో పోలిస్తే పెరిగాయా తగ్గాయా అనే వివరాలను నమోదు చేశారు.

**మొసళ్ల సర్వే**

పాకాల సరస్సు లోతు 30అడుగులు. గోదావరి జలాల తరలింపు తో నీరు ఏడాదంతా అధిక మొత్తంలో నిల్వ ఉంటుంది. మొసలి గాలి పీల్చుకోవడానికి తన ముక్కును బయటకు పెడుతుంది. లోతైన నీటిలో ఉంటే శ్వాసకు ఇబ్బందిగా ఉంటుంది. దీంతో పాటు ఎండ కోసం తరచూ గట్టుకు చేరుతుంది. గుడ్లు పెట్టేందుకు ప్రత్యేకంగా గట్టు, గడ్డి ప్రాంతాలను ఏర్పాటు చేసుకుంటుంది. అందుకోసం పాకాలలో ఎలాంటి ఏర్పాట్లు చేయాలో సర్వే అధికారులు గుర్తించి అటవీ అధికారులకు తెలియజేస్తారు. ఆమేరకు తగిన వసతులు కల్పిస్తారు. సరస్సులో అవకాశం ఉన్న చోట ఎత్తయిన దిబ్బలను ఏర్పాటు చేస్తారు. మొసళ్లను జియో ట్యాగింగ్ చేసి లెక్కించారు.

**పక్షుల కోసం**

పాకాలకు ఆహారం కోసం వచ్చే వలస పక్షుల సంఖ్య రెండేళ్ల నుంచి కాస్త తగ్గింది. నీరు నిండుగా ఉండడంతో వాటికి ఆహారం సరిగా అందడంలేదు. వలస పక్షుల సంరక్షణ చర్యల గురించి తగిన సూచనలు చేస్తారు.


బోటులో తిరుగుతూ మొసళ్ల కదలికలను గుర్తిస్తారు. బైనాక్యులర్ లతో పక్షులు, వన్య ప్రాణుల వివరాలు నమోదు చేస్తారు. అడవిలో నీరు, ఆహారం లభ్యతపై వివరాలు నమోదు చేశారు.

**ఎఫ్ ఆర్వో రవికిరణ్**

సర్వే వివరాలు త్వరలో మాకు అందిస్తారు.దాని ఆధారంగా వన్యప్రాణులు, పక్షుల సంరక్షణకు చర్య తీసుకుంటామని ఎఫ్ ఆర్వో రవి కిరణ్ తెలిపారు.

## కోనరావుపేట గ్రామంలో పేకాట ఆడుతున్న 13 మందిని అరెస్టు చేసిన మెట్ పల్లి సర్కిల్ పోలీసులు- సిఐ నిరంజన్ రెడ్డి








**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి జనవరి 10:** శుక్రవారం తెల్లవారుజామున మెట్ పల్లి మండలంలోని కోణరావుపేట గ్రామ శివారులో అటవీ ప్రాంతంలో గత కొన్ని రోజుల నుండి పేకాట స్థావరం ఏర్పరచుకొని కొంతమంది పేకాట ఆడుతున్నారని సమాచారం రాగా సిఐ ఎ నిరంజన్ రెడ్డి మరియు మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ సిబ్బందితో రెండు బృందాలుగా ఏర్పడి పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని చుట్టుముట్టి పేకాట ఆడుతున్న 13 మంది వ్యక్తులను పట్టుకొనగా వారిలో ముష్కర కిషోర్ కథలా పూర్ మండల కేంద్రానికి చెందిన వ్యక్తి అనునతడు గత కొంత కాలంగా ఇతర ప్రాంతాల నుండి పేకాట ఆడే వారిని పిలిపించుకుంటూ వారి వద్ద డబ్బులు తీసుకొని ఆడిపించుచున్నాడని ఒప్పుకొనగా అచ్చట ఉన్న 12 మందిని అదుపులోనికి తీసుకొని పేకాట ఆడుతున్న స్థలంలో సుమారు 65 వేల ఐదు వందల రూపాయలు నగదు మరియు వారి వద్ద నుండి 9 బైకులను మరియు పదకొండు మొబైల్ ఫోన్లను స్వాధీన పరుచుకొని మెట్ పల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద స్వాధీన పరుచుకున్న డబ్బులను బైకులను మొబైల్ ఫోన్లను కోర్టులో డిపాజిట్ చేసి వారిపై చర్య నిమిత్తం కోర్టులో హాజరు పరుస్తామని సిఐ తెలిపారు పట్టుబడిన వ్యక్తులు పుష్కర కిషోర్ తోడేటి చంద్రశేఖర్ కోరుట్ల కల్లెడ లక్ష్మీ నరసయ్య మోహన్ రావు పేట ముస్కర సంతోష్ కథలా పూర్ పెద్ద బోయిన శ్రీనివాస్ కోరుట్ల కందరి నరేష్ రెడ్డి సిరికొండ ఎండి రఫీ దిన్ కోరుట్ల గోపిడి కృష్ణారెడ్డి దూలూరు ఆర్య తిరుపతి లొత్తునూరు మార వెంకట్ రెడ్డి సంగం మరియు కనుమల్ల లింగమూర్తి సుగుణాకర్ రావు జగిత్యాల చంద్రశేఖర్ రెడ్డి రాయికల్ గ్రామాలకు చెందినవారు వీరి అందరికీ ఆర్గనైజర్ గా పుష్కర కిషోర్ మరియు పెద్ద బోయిన శ్రీనివాస్ కలిసి పై వారందరినీ ఫోన్ల ద్వారా పిలిపించుకొని ఇచ్చట పేకాట ఆడిపించుచున్నారని పక్కా సమాచారంతో మెయిన్ రోడ్డు మీద నుండి మూడున్నర కిలోమీటర్లు వరకు చిన్న దారి కలదు ఇక నుండి మెట్ పల్లి సర్కిల్ పరిధిలో ఎక్కడైనా పేకాట ఆడినచో వారిపై చట్ట రీత్యా చర్య తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు





## 'ఇండియా' బ్లాక్ శాశ్వతం..

**కేవలం ఎన్నికల్లో పోటీ కోసం కాదు: ఫరూక్ అబ్దుల్లా**



**శ్రీనగర్:** ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ శాశ్వతమని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా అన్నారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసమే కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ కూటమికి చెందిన టీఎంసీ, శివసేన (యూబీటీ) వంటి పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి ఐక్యత, మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే అయితే ఈ కూటమిని ముగించవచ్చని ఫరూక్ అబ్దుల్లా కుమారుడు, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా గురువారం సూచించారు. కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో 'ఇండియా' కూటమి భవిష్యత్తు గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఫరూక్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఈ కూటమి శాశ్వతం. ఇది ప్రతి రోజు, ప్రతి క్షణానికి సంబంధించినది' అని అన్నారు. అయితే ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ప్రభుత్వం కేంద్రంతో పోరాటం చేయదని తెలిపారు. జమ్ముకశ్మీర్ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

# మియాపూర్ పరిధిలో దోమలు బాబోయ్ దోమలు

-వణుకుతున్న ప్రజలు
-పట్టించుకోని అధికారులు

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి జనవరి 10:** వర్షాకాలం ముగిసిపోయి చలికాలం కావడంతో పరిసరాలన్ని గడ్డి, చిన్న చిన్న మొక్కలతో పచ్చగా మారిపోయాయి. దీంతో పాటే దోమలు కూడా విపరీతంగా పెరిగిపోయి మనుషుల మీద దండ యాత్ర చేస్తున్నాయి. వాటిని లార్వా దశలోనే నిర్మూలించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం తో అవి మరింతగా వృద్ధి చెందాయి.

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందా నగర్ సర్కిల్ మియాపూర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తి ల్లో దోమలు వీర విహారం చేస్తున్నాయని గ్రామస్థులు, కాలనీ వాసులు తెలిపారు. గత కొన్ని రోజులుగా దోమల బెడద ఎక్కువైందని వీటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఫిర్యాదు చేయగా ఒకసారి రెండు సార్లు ఫాగింగ్ చేశారని, మళ్ళీ నాలుగైదు నెలలు గా ఒక్కసారి కూడా ఫాగింగ్ చేయడం లేదని వాపోతున్నారు.

**దోమల మందు పిచికారీ చేయాలి గ్రామస్తులు**

మక్త గ్రామం లో దోమల నివారణకు దోమల మందును పిచికారీ చేయాలనీ గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. వీధుల్లో, చెత్త వేసే ప్రాంతాల్లో, నీరు నిలువ ఉండే ప్రాంతాలు, చెరువు చుట్టూ దోమల నివారణకు స్ప్రే లు పిచికారీ



చేయాలనీ కోరుతున్నారు. ఈ విషయమై అధికారులకు ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదులు చేసినా ఎవ్వరు పట్టించుకోవడం లేదన్నారు.

**వైరల్ ఫీవర్ లు వచ్చే అవకాశం ఉంది...**

అసలే వర్షాకాలం కావడంతో సాధారణంగా వైరల్ ఫీవర్ లు వస్తుంటాయి. పైగా దోమలు ఎక్కువ అవ్వడంతో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు.

గ్రామంలో, గ్రామం చుట్టూ పక్కలా చెత్త కుప్పలు, మురికి నీటి ప్రవాహాలు ఉండడంతో పాటు, పిచ్చి మొక్కలు కూడా విపరీతంగా పెరిగాయని ఇవన్నీ దోమలు పెరగడానికి కారణమాయ్యాయని, వీటిని తొలిగించాలని అధికారులను గ్రామస్థులు కోరుతున్నారు. ఫాగింగ్ తో పాటు, దోమల నివారణకు మందులను పిచికారీ చేయాలనీ వారు కోరుతున్నారు

**అధికారులు చర్యలు తీసుకోవాలి - గణేష్ ముదిరాజ్**

దోమల నివారణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. ఇపుడు అసలే కొత్త కొత్త రోగాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మరోసారి కరోనా లాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారని, వాటిని దృష్టిలో ఉంచుకొని అయినా మున్సిపల్ అధికారులు దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అయన కోరారు.

## విద్యార్థులకు అవసరమైన
# ఆట వస్తువులు కొనుగోలు చేయడానికి నగదు విరాళం






విద్యార్థుల ఆట వస్తువులకు 15 వేల నగదు వితరణ

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 10** ఉపాధ్యాయుడి జన్మదినం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఆడుకోవడానికి అవసరమైన ఆట వస్తువులకు 15 వేల రూపాయల నగదు వితరణ చేసి తన ఉదారత ను చాటుకున్న ఉపాధ్యాయుడు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి ఎల్లారెడ్డి పేట జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న ముత్యాల శ్రీనివాస్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా పాఠశాల లోని విద్యార్థుల ఆట వస్తువులకు 15 వేల రూపాయలను ప్రధానోపాధ్యాయుడు మనోహర చారి కి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ హరి ఎంపీడీవో సత్తయ్య, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ లయన్స్ క్లబ్ సభ్యులు మాజీ సర్పంచ్ కొండాపురం బాల్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, షేక్ గౌస్, చెన్ని బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండే శ్రీను నంది కిషన్ లయన్స్ క్లబ్ సెక్రెటరీ నాయిని భాస్కర్ రెడ్డి, ముత్యం రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు హన్మాండ్లు, స్వామి,శైలజ శంకర్, ప్రభాకర్, శ్రీనివాస్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ జీనియస్ పాఠశాల లో కోలాహలంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు




**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 10:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని స్థానిక లిటిల్ జీనియస్ హైస్కూలు లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు, విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయక దుస్తులను ధరించి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు,ఉదయం ప్రీ ప్రేమరీ , ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులతో ముగ్గుల పోటీలు గంగిరెద్దుల వేషాధారణ, హరిదాసుల వేషాధారణ, రైతుల వేషాధారణలో పిల్లలు సందడి చేయగా మధ్యాహ్నం హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి సందడిగా ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉపన్యసిస్తూ అన్ని మతాల వారు వారి వారి సంప్రదాయాలు గౌరవిస్తూ తగువిధంగా పండుగలు జరుపుకోవాలని , పండుగలు మన జీవన విధానాన్ని తెలియజేస్తాయని తెలిపారు, అందరు ఆనందంతో పండుగ జరుపుకోవాలని అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద,ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, పాఠశాల డైరెక్టర్ కొత్త రాజు, అడ్వైజర్ శంకర్, ఉపాధ్యాయులు ప్రమీల, మహేష్, ఇబ్రహీం ,నరేష్, దేవదాస్, జీవిత,మాధవి మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పేట మండల పరిధిలో
# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు







**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 10:** ఎల్లారెడ్డి పేట మండలంలో వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో వివిధ పార్టీల నాయకులు, భక్తులు, ప్రజలు స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు నవీనా చారి ఆధ్వర్యంలో, గొల్లపల్లి లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో బుగ్గ వాసు శర్మ ఆధ్వర్యంలో మూడు గుళ్ళ హనుమాన్ ఆలయంలో కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో ఆయా ఆలయ పూజారులు ఉత్తర ద్వారం ఏర్పాట్లు చేసి స్వామి వారిని ప్రజలు దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు.

## మల్లాపూర్ మండలంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

- భక్తులతో కిక్కిరిసిన ప్రధాన ఆలయాలు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 10:** మల్లాపూర్ మండల వ్యాప్తంగా ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వాల్గొండ గ్రామంలోని గోదావరి ఒడ్డున ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయంలో, మొగిలిపేట గ్రామంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి పురస్కరించుకొని ఉత్తర ద్వారా దర్శనం ద్వారా భక్తులు ఆలయంలోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండి వందలాది సంఖ్యలో భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలను చెల్లించుకున్నారు. కాగా ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో విద్యార్థులచే నమూనా ఎన్నికల నిర్వహణ





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 10:** మల్లాపూర్ మండలంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులచే నమూనా ఎన్నికలు నిర్వహించారు. ఇందులో పిల్లలు నాయకులుగా కాంటెస్ట్ చేయడం మిగతా పిల్లలు వాళ్లని ఎన్నుకోవడం అసెంబ్లీ సాధారణ ఎన్నికలను తలపించేలా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ ఓటు హక్కుని ఉపయోగించుకున్నారు. ప్రిన్సిపాల్ భూమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల గురించి వాటి నిర్వహణ గురించి క్లుప్తంగా తెలియపరచాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఇక్కడ స్థానిక ఎస్సై కే. రాజు ఎంపిడిఓ శశి కుమార్ రెడ్డి, మోడల్ స్కూల్ చైర్మన్ ఆకుల తేజశ్రీ పాఠశాలను సందర్శించి ఓటు హక్కుని వినియోగించుకున్నారు. విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

## మృతి చెందిన గుమస్తా



## బండి వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 10:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బండి వెంకటేష్ అనే గుమస్తా గత నెల మూడో తేదీన అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా జమ్మికుంట పట్టణంలో గుమస్తా గా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ అనారోగ్యంతో మృతిచెందగా గుమస్తాల సంఘం అధ్యక్షులు పోశాల వెంకన్న ఆధ్వర్యంలో గుమాస్తా లు అందరూ కలిసి అడ్తిదారుల సహాయంతో 53000 జమ చేసి అట్టి రూపాయలను మృతుడి కూతురైన అన్విత శ్రీ పేరు మీద సుకన్య యోజన పథకంలో పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. తనతో పని చేసిన గుమస్తా కు అండగా తాము ఉన్నామని తెలియజేస్తూ, ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమానికి కమిటీ సభ్యులు అర్థిదారులు పాల్గొన్నారు.

## ఎంపిఎల్ 8 క్రికెట్ టోర్నమెంటు నిర్వహించిన మేడిపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు

**ముఖ్య అతిథిగా పాల్గొని టాస్ వేసి క్రీడలను ప్రారంభించిన ఎస్సై శ్యామ్ రాజ్**





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జనవరి 10:** క్రీడల వల్ల ఆరోగ్యం మానసిక ఉత్సాహం కలుగుతుందని మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు అన్నారు. శుక్రవారం రోజు మేడి పల్లి మండల కేంద్రం లో ఎస్సై శ్యామ్ రాజ్ ఎంపిఎల్ 8 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. టెక్నాలజీ యుగంలో యువత ఒత్తిడి కి గురు కాకుండా క్రీడలు మేలు చేస్తాయని నాగరాజు తెలిపారు. యువతకు క్రీడలపై అసక్తి పెరిగేందుకే ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. మరోవైపు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడిపల్లి ఎస్సై శ్యాం రాజ్ టాస్ వేసి క్రికెట్ పోటీ లను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని శ్యాం రాజ్ తెలిపారు. క్రీడాకారులకు తన ప్రోత్సహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్సై శ్యాం రాజ్ కు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి మకిలి ఇజ్రాయిల్ టోర్నమెంట్ నిర్వహకులు మర్రి పెల్లి రాజా గౌడ్,బండారి రమేష్ చిపిరిశెట్టి లింగారెడ్డి, బండారి నరేష్, తోపారపు గణేష్ తదితరులు పాల్గొన్నారు

## దూమాల లోని ఏక లవ్య గురుకుల జూనియర్ కాలేజీలో ఉచిత ఆరోగ్య శిబిరం







**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 10:** ఎల్లారెడ్డి పేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దుమాలలోని ఏకలవ్య గురుకుల జూనియర్ కళాశాల, హాస్టల్ విద్యార్థులకు ఎల్లారెడ్డి పేట ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. హాస్టల్ లోని 133 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణి చేశారు.విద్యార్థుల రక్త పరీక్షల కొరకు 18 మందిని ఎల్లారెడ్డి పేట కు పంపించారు. ఈ కార్యక్రమములో మండల వైద్యాధికారి డాక్టర్ సారియా అంజుమ్, హెల్త్ అసిస్టెంట్ బాబు, ఏ ఎన్ ఎం లు కమల, భూలక్ష్మి, శ్యామల, శారద, సుమలత లు పాల్గోన్నారు.

## ఐలా పూర్ గ్రామంలో నిమిష కవి నవీన్ పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలల్లో భగవద్గీత ల పంపిణీ

**షణ్ముఖ వెలుగు కోరుట్ల రూరల్ ప్రతినిధి జనవరి 10:** కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో నిమిషకవి నవీన్ పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలో ఉన్న అన్ని పాఠశాలలకు భగవద్గీత పుస్తకాలు అందజేశారు భగవద్గీత యొక్క జ్ఞానాన్ని సమస్త మానవాళికి మార్గ దర్శనం కాబట్టి ప్రతి ఒక్కరు భగవద్గీతను చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఇట్టి కార్యక్రమంలో ఏలేటి లింగారెడ్డి,కాలాగిరి మల్లారెడ్డి, అన్నెల సురేష్, రాజోజి గోపి మామిడాల రాజేష్ రాజోజి మహేష్, మారుపాక పవన్, వెంకటరెడ్డి రాజు విశ్వరూప చారి పాల్గొన్నారు



## జమ్మికుంట శివాలయంలో ఎసిపి దంపతుల ప్రత్యేక పూజలు

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 10 :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా జమ్మికుంట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శివాలయంలో నిర్వహించబడుచున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ మరియు జమ్మికుంట పట్టణ సిఐ పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. తదనంతరం అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు హుజురాబాద్ ఏసిపి మరియు జమ్మికుంట సిఐ లను శాలువాలతో సన్మానించారు



# కమలా పూర్ మండల కేంద్రంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు







**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 10** కమలా పూర్ మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో పి ఎన్ మూర్తి క్లాత్ స్టోర్స్ హనుమకొండ వారి సహకారంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథులుగా కమలా పూర్ సిఐ హరికృష్ణ రిటైర్డ్ డిఎస్పి పుల్ల సంజీవరావు ఎక్స్ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి డాక్టర్ పుల్లా శ్రీనివాస్ కమలా పూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీరాణి - రవీందర్ లు హాజరయ్యారు ముగ్గుల పోటీల్లో దాదాపు 50 మంది పాల్గొని చక్కని ముగ్గులతో అలరించారు ముగ్గుల పోటీల్లో పాల్గొని చక్కని ముగ్గులు వేసిన మహిళల ముగ్గులకు స్థానిక గర్ల్స్ అండ్ బాయ్స్ హై స్కూల్ నుండి విచ్చేసిన ఉపాధ్యాయురాలు న్యాయ నిర్ణేతలు గా ఉండి విజేతలను ఎంపిక చేశారు. విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు మొదటి బహుమతిని నందికొండ అనుష 10,116/- విలువ గల పట్టుచీర రెండవ బహుమతి పుల్ల హేమలత 5,116/-ల విలువగల పట్టుచీర మూడవ బహుమతి మౌటం లావణ్య 3,116 /-విలువల పట్టు చీర మరియు 10 మందికి కన్సోలేషన్ బహుమతులుగా ఒక్కొక్కరికి 1,116 /-రూపాయల విలువగల పట్టు చీరలను బహుకరించారు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి టిఫిన్ బాక్సులు బహుమతిగా అందజేయడం జేశారు నిర్వాహకులు అతిథులను న్యాయ నిర్ణేతలు ను శాలువాలతో ఘనంగా సన్మానించారు . దీనితో పాటు పుల్ల ఫ్యామిలీ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ వారు 300 మందికి ఉచిత కంటి పరీక్షలు చేసి అవసరం అయినా వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పుల్ల ఫామిలీస్ సభ్యులు పుల్ల కొమురయ్య పుల్ల ఎడ్వర్డ్ పుల్ల సుధాకర్, పుల్ల సంజీవ్ , పుల్ల యొసెబు, పుల్ల శ్రీనివాస్, పుల్ల శోభన్ , పుల్ల ఐలయ్య , పుల్ల శంకర్ , పుల్ల వినోద్ పుల్ల కుమార్ పుల్ల రాజు ,పుల్ల నవీన్ పుల్ల రాజేష్, పుల్ల శ్రీకాంత్, పుల్ల వర్శిత్ ,పుల్ల రాధ ,పుల్ల బుజ్జమ్మా,పుల్ల గీత, పుల్ల విజయ,పుల్ల హైమా,పుల్ల ఉమా,పుల్ల రాజేంద్ర లు మండల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శివాని బాలుర

# జూనియర్ కళాశాల ఫేర్ వెల్ పార్టీ వేడుకలు






**ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేటర్ మరియు సైకాలజిస్ట్ గంప నాగేశ్వరరావు**

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 10:** హనుమకొండ చింతగట్టులో గల యంటిఆర్ గార్డెన్ లో శివాని బాలుర కళాశాల ఫేర్ వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేటర్ మరియు సైకాలజిస్ట్ గంప నాగేశ్వరరావు పాల్గొని నీ గమ్యం ఎంత ఎత్తులో ఉన్నప్పటికీ, దానినీ చేరుకునే మార్గం మాత్రం నీ కాళ్ళ క్రిందనే మొదలవుతుంది.. అని కావున దానికి అనుగుణంగా మన నడవడిక ఉండాలి అని అన్నారు
ఈ కార్యక్రమంలో శివాని విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బాలుర విద్యార్థులు అన్నిరంగాలలో ఉన్నత అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ఓడిపోతే గెలవడం నేర్చుకోవాలి... చెడిపోతే ఎలా బాగుపడాలో నేర్చుకోవాలి... సమాజంలో గెలుపును ఎలా పట్టుకోవాలో తెలిసిన వాడికంటే ఓటమిని ఎలా తట్టుకోవాలో తెలిసిన వాడే గొప్పవాడు అని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నారు ఈ కార్యక్రమంలో శివాని విద్యా సంస్థల డైరెక్టర్లు జి సురేందర్ రెడ్డి వి.చంద్రమోహన్, టీ రాజ్ కుమార్, యన్ రమేష్, ఏ మురళీధర్, ఎస్. సంతోష్ రెడ్డి, వి సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి



# వైభవంగా రంగనాథ స్వామి ఉత్తర ద్వార దర్శనం







**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి జనవరి 10:** ఉత్తర శ్రీ రంగంగా ప్రసిద్ధి గాంచిన శ్రీరంగాపురం రంగనాథ స్వామి దేవాలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరిగింది. తెల్లవారు జామున స్వామివారికి అభిషేకాలు అనంతరం రంగనాథ స్వామి ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ప్రధాన అర్చకులు విష్ణు నారాయణాచార్యులు రంగనాథ స్వామి వారికి పూజలు నిర్వహించి, వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యతను భక్తులకు వివరించి,అనంతరం తీర్థ ప్రసాదాలు పంచడం జరిగింది. సేవా భారతి ఆధ్వర్యంలో సేవా భారతి సభ్యులు దాతల విరాళాల ద్వారా భక్తులకు పులిహోర ప్రసాదాలు పంచడం జరిగింది.

## వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి

**- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 10:** వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీరంగాపురం రంగనాథ స్వామి దర్శనం అనంతరం ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డికి రంగనాథ స్వామి ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతించి,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వైకుంఠ ద్వారం గుండా శ్రీ రంగనాథ స్వామిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజామోధమైన పరిపాలన అందిస్తుందని,వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, సీనియర్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ మహేష్ గౌడ్,కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న,మండల కాంగ్రెస్ నాయకులు సయ్యద్ వహీద్,టైలర్ అంజి,పసుల రాజ వర్ధన్,పసుల వెంకటేష్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాముల కొరకు జమ్మికుంట నుంచి

# వరంగల్ మీదుగా ప్రత్యేక రైలు భోగి ఏర్పాటు






**కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ధన్యవాదాలు తెలిపిన అయ్యప్ప స్వాములు**

**- అయ్యప్ప స్వామి దేవాలయం నుండి స్థానిక రైల్వే స్టేషన్ వరకు స్వాములు పాదయాత్ర**

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 10:** జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నుండి స్థానిక రైల్వే స్టేషన్ వరకు అయ్యప్ప స్వాములు పాదయాత్రను నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాలలు ధరించి 41 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షను తీసుకొని ప్రతి నిత్యం అయ్యప్ప స్వామిని స్మరించుకుంటూ భక్తి పారవశ్యంతో భజన కార్యక్రమాలను, పడిపూజ లను నిర్వహించిన అయ్యప్ప స్వాములు ఇరుముడిని కట్టుకొని అయ్యప్ప స్వామి దర్శనం కోసం అయ్యప్ప స్వామి దేవాలయం నుండి పాదయాత్రగా రైల్వే స్టేషన్ చేరుకున్నారు . ఈ సందర్భంగా పట్టణ ప్రజలు అయ్యప్ప స్వాములకు భారీగా స్వాగతం పలికారు. జమ్మికుంట పట్టణం నుండి శబరిమలకు బయలు దేరుతున్న అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రైల్వే అధికారులతో ప్రత్యేక చొరవ తీసుకొని ఒక ప్రత్యేకమైన బోగిని జమ్మికుంట నుండి ఏర్పాటు చేసి దానిని వరంగల్ లో అటాచ్ చేసే విధంగా మాట్లాడి ఒప్పించి అయ్యప్ప స్వాముల కోరికను మన్నించి వారి కోసం బోగిని ఏర్పాటు చేయడం పట్ల గురు స్వాములు హర్షం వ్యక్తం చేస్తూ బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## అస్థి పన్నుల వసూళ్లు లో రాష్ట్ర స్థాయిలో

# మొదటి స్థానం లో జమ్మికుంట మున్సిపాలిటీ





**జమ్మికుంట మున్సిపాలిటీ**

**కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్**

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 10:** రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను వసూలు లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించినందుకు మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మన్ పాలక వర్గానికి, మున్సిపాలిటీ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో ప్రత్యేక సమావేశం నిర్వచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచామని ఆయన అన్నారు. నల్ల బిల్లు వసూలు లో స్టేట్ లో మూడో స్థానం, భువన్ లో వంద శాతం పూర్తి చేసుకొని నాలుగో స్థానములో నిలిచామని జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని వచ్చే నెల చివరి వరకు పూర్తి స్థాయిలో పన్నులు వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు. మార్చి నెల చివరి వరకు వంద శాతం వసూలు చేయాలని పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, వైస్రాయ్ మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## బిజెపి మాజీ ఎంపీ చేసిన వాఖ్యలు ఉప సంహరించు కోవాలి ఎంపీ ప్రియాంక గాంధీకి క్షమాపణలు చెప్పాలి

**యూత్ కాంగ్రెస్ ఉమ్మడి మేడిపల్లి మండల అధ్యక్షులు ఉమ్మడి రవి**



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 10:** కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై వివాదస్పద వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ బిధుడి వెంటనే క్షమాపణ చెప్పాలని ఉమ్మడి మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని రహదారులను ప్రియాంక గాంధీ చెంపలు లాగా తీర్చిదిద్దుతామని బీజేపీ నేత వ్యాఖ్యానించడం సిగ్గుచేటని అలాంటి వాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు రమేష్ బీదుడీ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని బహిరంగంగా ప్రియాంక గాంధీకి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి నాయకులకు మహిళలను కించపరచడం అలవాటుగా మారిందని రమేష్ భీదుడి చేసిన వ్యాఖ్యాలను ఖండిస్తున్నానని అన్నారు బిజెపి నేత చేసిన వ్యాఖ్యాలను వెనుకకు తీసుకుని వెంటనే క్షమాపణ చెప్పకపోతే పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు

## జగిత్యాల ధర్మపురి రహదారి పై

## ఘోర రోడ్డు ప్రమాదం కొండాపూర్ యువకుడు దయ్యాల వంశీ మృతి









**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 10** : జగిత్యాల జిల్లా ధర్మపురి హైవే రహదారి పై తక్కళ్లపల్లి లో రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొనగా ఇద్దరు జాబితా పూర్ గ్రామానికి చెందిన అరవింద్ సాయి అక్కడికక్కడనే ఇద్దరు మృతి చెందగా మరొకరు జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దయ్యాల వంశీ( 24 )ని ఆసుపత్రి కి తరలించు చుండగా మార్గమధ్యంలోనే మృతి చెందారు దయ్యాల వంశీ దుబాయ్ నుండి వచ్చి నాలుగు ఐదు రోజుల మాత్రమే కావస్తుంది అని తెలిసింది యాక్సిడెంట్స్ ఎలా జరిగిందో ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

## టి 10 క్రికెట్ టోర్నీలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 10:** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో ఈ నెల 8 నుంచి 10 వ తేదీ వరకు జరిగిన అండర్ 15.. టీ%-%10 క్రికెట్ టోర్నీలో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించిన వనపర్తి జిల్లా పెబ్బేరు ప్లేయర్స్ ఆటలో సత్తా చూపి మొదటి స్థానంలో నిలిచి విన్ అయ్యారు. టీమ్ లో తెలంగాణ నుంచి 11 మంది టోర్నీ కి వెళ్లగా అందులో వనపర్తి జిల్లా పెబ్బేరు మోడల్ స్కూల్ కు చెందిన పదో తరగతి విద్యార్థులు కెప్టెన్ చరణ్,ప్లేయర్స్ సాక్షిక్ మహేశ్ ,భీష్మంత్,చందు, పరశురాముడు,అఫ్రోజ్, యోగేశ్వర్,ఫర్హాన్ రేహాన్ ,గణేశ్ లు ఆటలో చక్కటి ప్రతిభను కనబరిచి టీంను మొదటి స్థానంలో ఉంచారు. ఈ సందర్భంగా టీ 10 టెన్నిస్ క్రికెట్ ఆర్గనైజర్ ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. వారి వెంట పీడీ కమలాకర్, కోచ్ శంకర్, మనోహర్ ఉన్నారు.నేషనల్ లెవెల్ లో గెలిచినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## కోరుట్ల ప్రెస్ క్లబ్ లయన్స్ క్లబ్ విజన్ కేర్ ల ఆధ్వర్యంలో 54 ఉచిత కంటి శస్త్ర చికిత్సలు విజయవంతం




**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి జనవరి 10:** జగిత్యాల జిల్లా కోరుట్ల లో కోరుట్ల ప్రెస్ క్లబ్ లయన్స్ క్లబ్ విజన్ కేర్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నుండి 54 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్ లో విజయవంతమయ్యాని లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఉపాధ్యక్షులు, నేత్ర వైద్య నిపుణులు మరియు మా ఐ కేర్ నిర్వాహకులు లయన్ ముబీన్ తెలిపారు.వీరందరని కోరుట్ల లో శుక్రవారం దింపామన్నారు.ఉచిత రవాణా భోజన వసతులు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ డా.అనూప్ రావు, నేత్ర వైద్య నిపుణులు పూదరి దత్తా గౌడ్, డా.అనురాగ్ పవార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, మహమ్మద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో సారి కోరుట్ల బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు గా బింగి వెంకటేష్ నియామకం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 10:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ కోరుట్ల అధ్యక్షునిగా రెండో సారి బింగి వెంకటేష్ ను నియమిస్తూ జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎల్.ఎస్ రెడ్డి గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు . ఈ సందర్భంగా బింగి వెంకటేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవసారి కోరుట్ల పట్టణ శాఖ బాధ్యతలు అప్పజెప్పిన అధిష్టానానికి అదే విధంగా ఈ అవకాశం కల్పించిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కు అలాగే సహకరించిన జిల్లా పెద్దలకు నాయకులకు నా వెన్నంటే ఉండి అనుక్షణం పార్టీ కొరకై పార్టీయే ప్రాణంగా భావించే నాతోటి కార్యకర్తలకు ఎల్లవేళలా నా భుజం తట్టి నిలిచె అనునిత్యం నన్ను ప్రోత్సహించిన నా బంధువులు మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా అందరి సమిష్టి కృషితో కోరుట్ల పట్టణ నాయకులు కార్యకర్తల సమన్వయంతో భారతీయ జనతా పార్టీని క్రింది స్థాయి నుండి(గల్లీ నుండి) పార్టీ పటిష్టతకు కృషి చేద్దామని కోరుట్ల పట్టణాన్ని భారతీయ జనతా పార్టీ కంచుకోటగా తయారుచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కోరుటలో బిజెపి జెండా ఎగరవేయడమే ధ్యేయంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అనునిత్యం కోరుట్ల ప్రజలను నాయకులను, కార్యకర్తలను కలుపుకు పోతూ పార్టీ ప్రవాహాన్ని పెంచడమే తన ఆశయం అని బింగి వెంకటేష్ తెలిపారు

## భక్తాంజనేయ స్వామి ఆలయం లో ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం

**ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్**



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 10 :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు నిర్వహించగా ఆలయ అర్చకులు శేషం వరప్రసాద్ ప్రత్యేక పూజలను చేశారు . స్వామి వారికి చుంచు వీరేశం దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించగా ఈ ఉత్సవాల్లో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు కౌన్సిలర్ లు బొద్దుల అరుణ,జుగూరు సదానందం, పొనగంటి విజయలక్ష్మి, ఆలయ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రామ్మూర్తి, వి,తిరుపతి, వి, రవీందర్, చిరంజీవి వందలాది మంది భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## రంగనాథ స్వామిని దర్శించుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నీలం మధు ముదిరాజ్ లు



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 10:** శ్రీరంగాపూర్ మండల కేంద్రం లోని రంగనాథ స్వామిని వైకుంఠ ఏకాదశి సందర్భంగా దర్శించుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మరియు నీలం మధు ముదిరాజ్. ఈ సందర్భంగా శ్రీరంగాపూర్ మత్స్య సహకార సంఘం సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,మత్స్యకారులు ఆంజనేయులు,ఎర్ర కృష్ణయ్య, సొప్పరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 10:** ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశా వర్కర్లు ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రజల ఆరోగ్యం కోసం ప్రజా సౌకర్యార్థం కోసం కింది స్థాయిలో మహిళలు పిల్లల మెరుగైన ఆరోగ్యం కోసం పరితపించే తమకు తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తమ డిమాండ్లను అసెంబ్లీలో లేవనెత్తాలని వారు ఎమ్మెల్యే ను కోరారు . తమ న్యాయమైన డిమాండ్ లను తెలియజేశారు అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆశా వర్కర్లు వి న్యాయమైన డిమాండ్లు అని వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖా అధికారులు ఉప్పల్ నియోజకవర్గ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా సత్యనారాయణ స్వామి ఆలయం ప్రత్యేక పూజలు

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 10:** ఉప్పల్ నియోజకవర్గ రామాంతపూర్ డివిజన్ లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ గంథం జ్యోత్స్న నాగేశ్వరావు తో కలిసి ఇంద్రా నగర్ శ్రీ రమాసహితా సత్యనారయణ స్వామి ఆలయంలో గొఖలే నగర్ వేంకటేశ్వర స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు అనంతరం స్థానిక ప్రజలలో కాలని సమస్యల గురించి పలు విషయాలు చర్చించాడు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి ,సురం శంకర్ చాంద్ పాషా ,వెంపటి శ్రీను,ఆలే రమేష్ ,మద్దురి శ్రీనివాస్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,రవి,గౌతమ్, జెసి బి రాజు సురేష్ ,వంశీ యాదవ్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డబల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్ లిఫ్ట్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే






**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 10:** ఉప్పల్ నియోజకవర్గంలోని మీర్ పేట్ -హౌసింగ్ బోర్డు డివిజన్,చైతన్య నగర్ డబుల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లిఫ్ట్ సర్వీస్ ను ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక ప్రజలతో కలిసి ప్రారంభించారు. అనంతరం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇప్పుడు ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం ఎంతో సంతోషకర విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్ ప్రభుదాస్, జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య మరియు అపార్ట్మెంట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,కాలని వాసులు, ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పూజలు





**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 10:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా వనపర్తి జిల్లా శ్రీరంగాపురంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని స్వామివారికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి దంపతులకు పండితులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీహరి రాజు,మాజీ ఎంపీపీ ఆవుల కురుమూర్తి, యాపర్ల రాంరెడ్డి, తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూరారం జిల్లా పరిషత్ పాఠశాలకు మహాదేవం సేవా సదన్ ఫౌండేషన్ డిక్షనరీ ల వితరణ



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి జనవరి 10:** మహాదేవ్ పూర్ మండలం లోని సూరారం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ కు మహదేవం సేవా సదన్ ఫౌండేషన్ డిక్షనరీ లు విరాళంగా అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు ఏం పురుషోత్తం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధి కి తమ సహకారాన్ని అందిస్తున్న మహాదేవం సేవా సదన్ ఫౌండేషన్ ఛైర్మెన్ పోలినేని రాజేందర్ రావు మరియు వైస్ ప్రసిడెంట్ కొరిపెల్లి ప్రశాంత్ రావు కు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరుపున కృతజ్ఞతలు తెలిపారు

# శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు





**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 10:** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ముక్కోటి ఏకాదశి గా పిలువ బడే విశేషమైన శుక్రవారం రోజున పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిల్ల కిష్టారెడ్డి పేటలో కొలువు తీరిన అతి ప్రాచీనమైన 250 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రాతః కాల సమయం ఉదయం నాలుగు గంటల ప్రారంభ సమయమును సుప్రభాత సేవతో,విష్ణు సహస్రనామ పారాయణ తో ఆరాధన కైంకర్యాలు ముగించుకొని ఐదు గంటలకు ఉత్తర ద్వారం గుండా,ద్వారానికి ఆరాధన చేసుకొని ప్రవేశించి స్వామివారికి శాంతియులై మొదలగు కైంకర్యాలు చేసుకొని అనంతరం భక్తుదులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ దేవాలయం ఎంతో ప్రాచీనమైన దేవాలయం గాను నిత్య కైంకర్యాలు అందుకుంటున్న ఏకైక దేవాలయంగా పేరుగాంచినది. ఇట్టి కార్యక్రమానికి పుష్పాలంకరణ దాతగా చెలిమిల్ల కిష్టారెడ్డి పేట మాజీ సర్పంచ్ సురగౌని రామన్ గౌడ్ దమయంతి, పూజా కైంకర్య దాత గా బుక్క సత్యనారాయణ నిర్మల కాషాయ జెండాలు ప్రసాద, దాతగా పెద్ది కొట్లనేషరాములు ఓంకారమ్మ వారి సహకారంతో మరియు గ్రామ ప్రజల సౌజన్యంతో ఉత్తర ద్వారా దర్శనం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ ప్రజలు ఆలయ పూజారి కిట్టు స్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపాలిటీ పరిధి లోగల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సూరారం జడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 10:** స్వామి వివేకానంద 163 జన్మదినం సందర్భంగా జడ్పి హెచ్ ఎస్ స్కూల్ సూరారం కాలనీలోని విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు .అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు జావిద్ మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు ఆదర్శమని ఆయన నడిచిన మార్గంలో నడవాలని చెప్పారు. సామాజిక సేవకుడు కోల రవీందర్ మాట్లాడుతూ వివేకానందుని జీవితానికి అనుమయం చేసుకొని గొప్ప స్థాయికి ఎదగాలని సూచించారు, నేటి యువతకు వివేకానందుడు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు, వివేకానందుని లాంటి యువకులు నేడు దేశానికి అవసరం వారు నడిచిన మార్గము చూపిన బాట ఈనాటి యువతకు ఆదర్శం కావాలని చెప్పారు. స్వామి చికాగోలో సర్వమత సమ్మేళన గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కోలా రవీందర్, ప్రధానోపాధ్యాయులు జావిద్ , చంద్రశేఖర్, మల్లికార్జున్, పుణ్యవతి వెంకట రావు, పాల్గొన్నారు.

## జీడిమెట్ల డివిజన్ పరిధిలో వైకుంఠ ఏకాదశి పూజల్లో పాల్గొన్న బిజెపి అర్బన్ కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 10:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి బౌద్ధ నగర్ లో శ్రీ సాయి బాబా ఆలయం లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి వారి కల్యాణ మహోత్సవం లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ఈ కార్యక్రమం లో వీరారెడ్డి, వెంకట్ రెడ్డి నార్ల కంటి దుర్గయ్య,సాయిలు,శివ తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com